# టింకూ!

– మంజులూరి కృష్ణకుమారి



**టిం**కూకి చాలా టెన్షన్‌గా వుంది. ఈరోజు మిస్ చెప్పిన ప్రాజెక్ట్ రిపోర్టు ఇవ్వకపోతే వూరుకోరు. చాలా సీరియస్‌గా చెప్పారు. ఇంటికి పంపించేస్తాను. పేరెంట్స్‌కి రిపోర్ట్ ఇస్తాను. నోటీసుబోర్డులో పేర్లలిస్ట్ పెడతాను. అని వార్నింగ్ ఇచ్చారు. తను నిన్న మొన్న క్రికెట్ చూస్తూ ప్రాజెక్ట్ గురించి అసలు పట్టించుకోలేదు. మమ్మీ హోంవర్క్ గురించి గుర్తు చేస్తే అన్నీ పూర్తిచేసానని అబద్ధం చెప్పేసాడు. ఇపుడు ఎలాగోలా మిస్‌కి రిపోర్ట్ చూపించాలి. కనీసం అరకొర out line అయినా ఇవ్వకపోతే ఊరుకోరు. ఏ ఆలోచనా రావడం లేదు. ఈ రిపోర్టు ఇస్తేనే ప్రీ ఫైనల్ వ్రాయనిస్తాను అని కూడా అన్నారు.

ఏదేనా ప్లాన్ వెయ్యాలి. ఈ అపాయం నుంచి తప్పించుకోవడానికి కిట్టూ అయితే మంచి సలహా చెప్తాడు. ఇంకా కిట్టూ బస్టాప్ క్కూడా రాలేదు. వాడువస్తే గండం గడిచే ఉపాయం ఆలోచించవచ్చు కదా ఈలోగా నా అంతట నేనే ఏదేనా ప్లాన్ వేస్తాను. ఈ రెండ్రోజులు ఊళ్ళో లేను. వేరే వూరు వెళ్ళాల్సి వచ్చింది అందుకని ప్రాజెక్ట్ తయారు చెయ్యలేదు అని చెప్పచ్చు. కాని వేరే వూరు ఎందుకు వెళ్ళాల్సి వచ్చిందో చెప్పాలి కదా. ఏం చెబితే బావుంటుంది? ఏ ఆలోచనా తట్టడం లేదు. కిట్టూగాడితో ఆలోచించి ఏదో ఒకటి చేద్దామని పెందలాడే బయల్దేరి వచ్చాడు. కారియర్ వద్దు. స్పెషల్ క్లాస్ వుంది. కాంటీన్లో తినేస్తానే అని మమ్మీకి అబద్ధం చెప్పాడు కూడా. ఈ కిట్టూకూడా రాలేదు.

స్కూల్‌బస్ దిగి క్లాస్ వైపు వెళ్తుంటే చటుక్కున ఓ ఐడియా వచ్చింది అహో! తిరుగులేని వుపాయం అన్పించింది. గబగబా లైబ్రరీ వైపు వెళ్ళాడు. అక్కడ ఓ అలమారలో సీనియర్ల రిపోర్ట్‌లు అన్నీ వరనగా పెట్టి వుండటం తను రెండుమూడుసార్లు చూశాడు. చకచకా ఆ అలమారా దగ్గిరికి వెళ్ళాడు. లైబ్రేరియన్ వేరే ఏదో పనిలో వున్నారు. ఎవరూ గమనించడం లేదు.

గబగబా ఆ రిపోర్ట్‌ల వరసలో మధ్యలో వున్న ఓపుస్తకం చటుక్కున తీసి బ్యాగులో పెట్టుకుని బయటికి వచ్చాడు.

క్లాస్‌రూంలోకి వెళ్ళి కూచున్నాడు. ఇంకా ఎవరూ రాలేదు. అమ్మయ్య! అనుకుని ఆ పుస్తకం తీసి చూశాడు. ముందు పేజీలో రిపోర్ట్ రాసిన వాళ్ళపేరు క్లాసు వివరాలు వుంటాయి. గబగబా ఆ పేజీని చించాడు. వేరే కాగితం మీద తన పేరు వివరాలు వ్రాసాడు. ఆ కాగితం పుస్తకం కవరు పేజీ మీద అతికించాడు. అమ్మయ్య! గండం గడిచింది. మిస్ రాగానే అందరితో కలిసి తను ఈ రిపోర్ట్ ఇచ్చేయచ్చు అని సంతోషంగా వూపిరి పీల్చుకున్నాడు.

ఏమీ ఎరగనట్టు మామూలుగా కూచున్నాడు. మిస్ వచ్చేలోగా పిల్లలంతా క్లాస్‌లోకి వచ్చికూచున్నారు. టేబిల్‌మీద పెట్టండి రిపోర్ట్‌లు అన్నారు మిస్. ముందు వెళ్ళినా చివర్న వెళ్ళినా తను పట్టుపడి పోతానన్పించి మధ్యలో తీసికెళ్ళి తన బుక్‌పెట్టి వచ్చేశాడు. నువు ఏటాపిక్ రాసావు? నువ్వేం రాసావు అని పిల్లలంతా ఒకళ్ళతో ఒకళ్ళు గుసగుసగా మాట్లాడుకుంటున్నారు.

మిస్ 'సైలెన్స్' అని గట్టిగా తిట్టి అటెండెన్స్ తీసారు. అమ్మయ్య గండం గడిచింది. అని టింకూ ఊపిరి పీల్చుకున్నాడు.

'ఈ రోజు లెసన్ చెప్పేముందు మీరంతా మీమీ రిపోర్ట్ గురించి చెప్పండి' అన్నారు మిస్ నవ్వుతూ.

"చచ్చాంరా దేవుడా!" అనుకున్నాడు టింకూ.

కనీసం రిపోర్ట్‌లో ఏముందో కూడా చూడకుండా అట్టమీద తనపేరు వివరాలు అంటించి కూచున్నందుకు తనని తను తిట్టుకున్నాడు.

ముందు ఫస్ట్ బెంచీలో శాలిని చెప్తోంది. అమ్మయ్య లన వంతు వచ్చేసరికి బెల్ అయిపోవాలి. తను నాల్గో బెంచీ కనుక దిగుల్లేదని సమాధానపడ్డాడు.

కాని మిస్ వరసకి ఒకళ్ళ చొప్పున లేపి రిపోర్ట్ గురించి అడుగుతున్నారు. టింకూకి చెమటలు పట్టాయి. "టింకూ, నీ రిపోర్ట్ గురించి చెప్పు"అన్నారు మిస్.

టింకూ వెర్రి మొహం వేసుకొని నిలబడ్డాడు. మరి మిస్, క్రికెట్ ఇండియా, శ్రీలంక అంటుంటే పిల్లలంతా గొల్లుమన్నారు.

ఓ క్రికెట్‌మాచ్‌ల మీద రిపోర్ట్ తయారుచేసావా. సెంచరీల వివరాలు, మాన్ ఆఫ్ ద మేచ్‌లు కలెక్ట్ చేసావా అన్నారు మిస్ నవ్వుతూ తల అడ్డంగా తిప్పిన టింకూ చెవి పట్టుకుని ఇంకెప్పుడూ కాపీ కొట్టడం, వేరే వాళ్ళ రిపోర్ట్ నీదని చెప్పడం చెయ్యకు. నువు లైబ్రరీలో బుక్ తీయడం క్లాస్‌లో కూచొని కవర్ చింపి అంటించడం అన్నీ చూసాను. అంటూ టింకూని అదిలించారు మిస్. ఇంకెప్పుడూ టింకూ హోంవర్క్ ఎగ్గొట్టలేదు. ★


## ఫిలింగైడ్ ఫ్రీ

కేవలం రూ. 25/-లు ఈక్రింది అడ్రసుకు యం.ఓ. చేయండి. వెంటనే 2 జోకుల పుస్తకాలు, 1 కవితల పుస్తకంతో 2006 ఫిలిం గైడ్ (సినీ తారల, దర్శకులు వగైరా అడ్రసులున్నది) పంపించబడును.

వై.కె.మూర్తి
దాసరివారి వీధి, సూర్యారావు పేట,
విజయవాడ-520 002.

నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు... Cell : 9393491009 Ph : 0866-2440095

విజయలక్ష్మి రైస్ కంపెనీ

గోవిందరాజుల నాయుడు వీధి, సూర్యారావుపేట,విజయవాడ-520 002
మా వద్ద అన్ని రకముల పాతబియ్యం, బాసుమతి, దంపుడుబియ్యం లభించును.